క్లుప్తంగా

మొక్కల పెంపకం సామాజిక బాధ్యత



మొక్కలు నాటుతున్న పంచాయతీ స్పెషలాఫీసర్ వెంకటసుబ్బారెడ్డి, తదితరులు

వేంపల్లె : మొక్కల పెంపకాన్ని సామాజిక బాధ్యతగా భావించాలని వేంపల్లె గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి వెంకటసుబ్బారెడ్డి, ఎంపీటీసీ కటిక చంద్రశేఖర్‌లు పేర్కొన్నారు. గురువారం స్థానిక రాజీవ్ నగర్ కాలనీలోని మదర్‌థెరిస్సా అనాథ వృద్ధాశ్రమంలో నిర్వాహకుడు వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు మొక్కలు నాటి పరిరక్షించుకోవాలన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యుడు షామీర్, వైఎస్సార్‌సీపీ నాయకుడు నంబూరు కుళ్లాయప్ప, వృద్ధులు, తదితరులు పాల్గొన్నారు.

అధిక ఉష్ణోగ్రతలతోనే పత్తిలో ఎండు తెగులు

వేముల : వేసవిలో పత్తి పంట సాగు చేయడం వలన అధిక ఉష్ణోగ్రతలతో పంటకు ఎండు తెగులు సోకిందని ఏరువాక కో ఆర్డినేటర్ మురళీకృష్ణ, కెవికే శాస్త్రవేత్త వీరయ్యలు పేర్కొన్నారు. గురువారం మండలంలోని దుగ్గన్నగారిపల్లెలో ఏఓ చెన్నారెడ్డితో కలిసి వారు దెబ్బతిన్న పత్తి పంటను పరిశీలించి మాట్లాడారు. పత్తిలో ఆకులు ఎర్రబడి పంట వాడినట్లు కనిపిస్తోందన్నారు. ఈ ఏడాది అధిక ఉష్ణోగ్రతలు ఉండటంతో పత్తిపంట దెబ్బతింటోందన్నారు. దీని నివారణకు మొదటిగా 10 గ్రాములు పొటాషియం నైట్రేట్ (13:0:45) లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. అనంతరం రెండు రోజుల వ్యవధిలో సాఫ్(కార్బండిజిమ్ మారికోజెబ్)ను లీటరు నీటికి మూడు గ్రాములు కలిపి మొక్క మొదలు నుండి పైభాగం వరకు తడిసేలా పిచికారి చేయాలన్నారు. కార్యక్రమంలో వీఏఏ లలిత, రైతులు పాల్గొన్నారు.

రాయితీలను సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న సంబటూరు ప్రసాద్‌రెడ్డి

కమలాపురం : ఉద్యాన, వ్యవసాయ రైతులకు, పాడి పరిశ్రమ, పశు పోషకులకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు సద్వినియోగం చేసుకుని దిగుబడులు పెంచుకోవాలని హార్టికల్చర్ స్టేట్ అడ్వైజర్ సంబటూరు ప్రసాద్‌రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక ఏడీఏ కార్యాలయంలో ఏడీఏ నరసింహారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. అగ్రికల్చర్, హార్టికల్చర్, పశు సంవర్ధక తదితర శాఖల అధికారులతో ఆయన రివ్యూ నిర్వహించారు. ఆ శాఖల ద్వారా రైతులకు అందుతున్న రాయితీలు, సబ్సిడీ పరికరాలపై ఆరా తీశారు. ముఖ్యంగా ఉద్యాన పంటలకు 90శాతం సబ్సిడీతో డ్రిప్, స్ప్రింకర్లు ప్రభుత్వం అందిస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకుని సాగు విస్తీర్ణాన్ని పెంచాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఉత్తమారెడ్డి, రాజుపాళెం సుబ్బారెడ్డి, సుమిత్రా రాజశేఖర్‌రెడ్డి, ఎస్సీ పుల్లారెడ్డి, తహసీల్దార్ సరస్వతి, ఏఓ సరస్వతి, హెచ్ఓ రేణుకా,మండల పశు వైద్యాధికారి మల్లికార్జున రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడండి

వేంపల్లె : గ్రామ పంచాయతీ పరిధిలోని ఏ ప్రాంతంలోనైనా తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని వేంపల్లె గ్రామ సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు గ్రామ పంచాయతీ సిబ్బందికి సూచించారు. గురువారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఈఓ సుబ్బారెడ్డి అధ్యక్షతన వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులకు సాధారణ సమావేశం నిర్వహించి మాట్లాడారు. పాపాఘ్ని నది నుంచి ప్రజలకు తాగునీటిని అందించలేక ఇబ్బంది పడుతున్నామని.. అందుకు సంబంధించి ఇటీవల సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జిల్లా పర్యటనలో భాగంగా నిధులు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. అందుకు కోటి రూపాయల నిధులు మంజూరు చేయిస్తానని గ్రామ అభివృద్ధి బాగా చేయాలని చెప్పినట్లు తెలిపారు. త్వరలోనే అన్నింటికీ పరిష్కారం చేసి గ్రామ పంచాయతీ అభివృద్ధి పథంలో నడిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందనానరు. కార్యక్రమంలో ఎంపీడీఓ మల్లికార్జునరెడ్డి, వార్డు సభ్యులు, ఎంపీటీసీలు, సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న సురక్షపై సమీక్ష

సింహాద్రిపురం : సింహాద్రిపురంలో గురువారం ఎంఎల్‌ఓ నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమంపై సచివాలయ సిబ్బంది, వలంటీర్లకు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఓ మాట్లాడుతూ సింహాద్రిపురంలో ఇంటింటికి తిరిగి ప్రజలకు వారికి కావాల్సిన సర్టిఫికెట్లతోపాటు సమస్యలను అడిగి తెలుసుకుని వారికి కావాల్సిన సర్టిఫికెట్లను అన్ని సిద్ధం చేసి ఉంచాలన్నారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు చెన్నకేశవరెడ్డి, బషీర్, మల్లికార్జునరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సిటీ ఫారెస్ట్‌ను పరిశీలించిన పాడా ఓఎస్డీ



సిటీ ఫారెస్ట్ నిర్వహణ గురించి చర్చిస్తున్న పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి

పులివెందుల : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈనెల 9వ తేదీన ప్రారంభించిన సిటీ ఫారెస్ట్ రాణితోపు, గరండాల్ రివర్ ఫ్రంట్ ప్రాంతాలను గురువారం పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సిటీ ఫారెస్ట్ రాణితోపు, గరండాల్ రివర్ ఫ్రంట్ ప్రాంతాలలో నిర్వహించే దుకాణదారులతో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డిలతో కలిసి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరవనంలో నూతనంగా నిర్మించిన దుకాణ సముదాయాలలో ఏ దుకాణాలు ఏర్పాటు చేస్తున్నారు.. వాటిపైన ముఖ్యంగా పెట్టిన షాపింగ్ మరొక షాపు పెట్టకూడదన్నారు. అలాగే ఎంట్రెన్స్ రుసుం చెల్లించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ప్రవేశ రుసుం రూ.20లు, బోటింగ్‌కు రూ.50లు, వాకర్స్‌కు నెలకు రూ.300లుగా నిర్ణయించారు. నగరవనంలోని 15 షాపులను కూడా అందుబాటులోకి తీసుకరావాలని కోరారు. సిటీ ఫారెస్ట్‌లో మొత్తం పురపాలక సంఘం నిర్ణయించిన ధరలకే విక్రయాలు చేయాలన్నారు. నగరవనంలో నో స్మోకింగ్ ఏరియాగా తీర్చిదిద్దాలని తెలిపారు. మూడేళ్లలోపు పిల్లలకు ఎలాంటి ప్రవేశ రుసుం ఉండదన్నారు. వాకింగ్, సైక్లింగ్, హార్స్ రైడింగ్, యోగా, బోటింగ్ తదితర వాటికి నెల పాసులు అందుబాటులో ఉంటాయన్నారు. వాటికి సంబంధించిన వివరాలను సిటీ ఫారెస్ట్ ప్రవేశ ద్వారం వద్ద ప్రదర్శించాలని అధికారులకు ఓఎస్డీ సూచించారు. వీటికి సంబంధించిన అన్ని రుసుములు ఆన్‌లైన్ ట్రాన్సక్షన్ రూపంలో మాత్రమే స్వీకరిస్తారని, నగదు రూపంలో ఉండవని చెప్పారు. వీటికి సంబంధించిన అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసుకుని ఆదివారం నాటికి నగర ప్రజలకు సిటీ ఫారెస్ట్‌ను అందుబాటులోకి వచ్చేలా అధికారులు సిద్ధం చేసుకావాలని కోరారు. కార్యక్రమంలో ఏపీజీబీసీ ఈఈ రమేష్‌బాబు, కౌన్సిలర్లు పార్నపల్లె కిశోర్, డేనియల్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ వెళ్లి ఓటర్ల లిస్ట్ వెరిఫికేషన్ చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఈఆర్ఓ చంద్రమోహన్

చెన్నూరు : బీఎల్వోలు, సూపర్‌వైజర్లు గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్ చేసి అందులో పేరు లేనివారిని గుర్తించి వారికి ఓటు హక్కు కలిగే విధంగా చర్యలు చేపట్టాలని కమలాపురం నియోజకవర్గం ఎలక్ట్రోల్ రిజిస్టర్ అధికారి చంద్రమోహన్ తెలిపారు. గురువారం ఆయన మండల తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లు, కార్యాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించి మాట్లాడారు. స్పెషల్ సమ్మర్ డివిజన్–2024కు సంబంధించి ఓటర్ లిస్టులో మార్పులు చేర్పులు అలాగే తొలగింపులు, ఒక పోలీస్‌స్టేషన్ నుంచి మరొక పోలీస్ స్టేషన్‌కు ఓటు బదిలీ వంటి వాటిపై ఓటర్లకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఫామ్–6 ద్వారా మార్పులు చేర్పులు, ఫామ్–7 ద్వారా తొలగింపులు, ఫామ్–8 ద్వారా కరెక్షన్స్ ఒక పోలింగ్ స్టేషన్లో నుండి మరో పోలింగ్ స్టేషన్‌కు బదిలీ ఉంటుందని ఆయన ఓటు గురించి వారికి పలు సూచనలు చేశారు. గ్రామాలలో ప్రతి ఇంటికీ వెళ్లి నప్పుడు అక్కడ చనిపోయిన వారి పేర్లు, తొలగించి అలాగే ఎందుచేతనైనా ఓటర్‌లిస్టులో పేరు తొలగి ఉంటే మళ్లీ వారిని దరఖాస్తు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఈఆర్‌ఐ ఈనెల 21వ తేదీ నుండి వచ్చేనెల ఆగస్టు 21 వరకు ఉంటుందని, బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లు, కార్యాలయ సిబ్బంది, జాగ్రత్తగా ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా నిర్వహించాలని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ మహమ్మద్ పఠాన్ అలీఖాన్, బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ట్రిపుల్‌ఐటీకి విద్యార్థుల ఎంపిక



వేంపల్లె బాలిక ఉన్నతపాఠశా విద్యార్థినులను అభినందిస్తున్న హెడ్‌మాస్టర్ నారాయణమ్మ

వేంపల్లె : ఆర్జీయూకేటీ పరిధిలోని ఇడుపులపాయ ఆర్‌కే వ్యాలీ, ఒంగోలు ట్రిపుల్ ఐటీలకు తొలి జాబితాలో జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన 10 మంది, వేంపల్లె బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు ఎంపికైనట్లు ఆ పాఠశాలల హెడ్మాస్టర్లు నారాయణమ్మ, శివనాగమునెమ్మలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షా ఫలితాలలో ప్రతిభ చూపిన చందన, భాను, ఎస్.సాహితీ, రూప, మౌనిక, హర్షిత, సాయి సుప్రియ, శ్రీహారిక, ర్యూన్సీ, భవ్యలు.. అలాగే జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన శివగణేష్, సుబ్రహ్మణ్యం, వెంకటసాయి, చైతన్యకుమార్, శశికుమార్, ఖాసిఫ్, అబీబ్‌లు ట్రిపుల్ ఐటీలకు ఎంపికయ్యారన్నారు. అలాగే రెండవ జాబితా, స్పోర్ట్స్ కోటా, ఎన్‌సీసీ కోటా జాబితాలో మరిన్ని సీట్లు వచ్చే అవకాశం ఉందన్నారు. వీరి ఎంపికపట్ల హెడ్మాస్టర్లతోపాటు ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. అలాగే వేంపల్లెలోని ఉషాకిరణ్ ఉన్నత పాఠశాలకు చెందిన శ్రీలక్ష్మి, విశ్వతేజ, యశస్విని, పల్లవిలు ఎంపికయ్యారని ఆ పాఠశాల కరస్పాండెంట్ బీఎస్ రమణారెడ్డి తెలిపారు.

జమ్మలమడుగు : పట్టణంలోని రామిరెడ్డిపల్లె రహదారిలో ఉన్న మహాత్మాజ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో ఐదుమంది విద్యార్థులు ట్రిపుల్‌ఐటీలో సీట్లు సాధించినట్లు ప్రిన్సిపాల్ కె.వి.రామకృష్ణారెడ్డి తెలిపారు. గురువారం ఆయన స్థానిక పాఠశాలలో విలేకరులతో మాట్లాడుతూ ఈ ఏడాది 2022–23 విద్యాసంవత్సరంలో తమ పాఠశాల నుంచి పదవ తరగతి విద్యార్థులు వందశాతం ఫలితాలను సాధించడంతోపాటు ఎస్.మహేష్, ఎం.అచ్యుత్‌కుమార్ ఏ.యశ్వంత్‌లకు ఆర్కే వ్యాలీలో, పి.కరుణా సాగర్ రెడ్డి, ఏ.మనోజ్‌కుమార్‌రెడ్డిలకు ఒంగోలు, నూజివీడులలో ట్రిపుల్‌ఐటీలో సీట్లు సాధించినట్లు వివరించారు.

12వ పీఆర్సీ ఏర్పాటుపై వైఎస్సార్‌టీఎఫ్ హర్షం

పులివెందుల టౌన్ : ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయుల కోసం రాష్ట్ర ప్రభుత్వం 12వ పీఆర్సీ కమిషన్ ఏర్పాటు చేయడంపట్ల వైఎస్సార్‌టీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సి.కె.వెంకటనాథరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ కమిషన్ చైర్మన్‌గా మాజీ ఐఏఎస్ అధికారి మన్మోహన్ సింగ్‌ను నియమించారని.. ఈయన ఉద్యోగ, ఉపాధ్యాయుల వేతన సవరణపై నివేదిక రూపొందించి ప్రభుత్వానికి అందించనున్నారని తెలిపారు. కేబినేట్‌లో ఈ నిర్ణయం తీసుకున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

వేంపల్లె : ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల కొరకు రాష్ట్ర ప్రభుత్వం 12వ పీఆర్సీ(వేతన సవరణ) కమిషన్ చైర్మన్‌గా రిటైర్డు ఐఏఎస్ అధికారి మనోహ్మన్ సింగ్‌ను నియమిస్తూ ఏడాదిలోగా నివేదిక సమర్పించాలని ప్రభుత్వం నిర్ణయించడంపట్ల వైఎస్సార్‌టీఎఫ్ జిల్లా అధ్యక్షుడు అమరనాథరెడ్డి, వైఎస్సార్‌టీఎఫ ప్రధాన కార్యదర్శి రమేష్‌బాబులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా శాఖ అభివృద్ధిలో భాగగా అనేక సంస్కరణలు తీసుకొచ్చిందని.. దాదాపు 2 లక్షల మంది ఉపాధ్యాయులకు ప్రశాంతంగా బదిలీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఉనత పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్ నియామకంలో భాగగా వేల మంది ఉపాధ్యాయులకు గతంలో ఎప్పుడూ లేని విధంగా పాఠశాల సహాయకులుగా పదోన్నతి కల్పించడం జరిగిందన్నారు. అలాగే ఎంఈఓ–2పోస్టులను సృష్టించి రాష్ట్రంలో దాదాపు 700 మందికి ఎంఈఓలుగా అర్హత గల హెడ్మాస్టర్లను నియమించిందన్నారు.

వైభవంగా ఆడికృత్తిక మహోత్సవం

కమలాపురం : మండల పరిధిలోని రామాపురంలోని మోక్షనారాయణ స్వామి ఆలయంలో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యస్వామి సన్నిధిలో ఆడి కృత్తిక మహోత్సవం వైభవంగా నిర్వహించారు. గురువారం స్వామి వారి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రధాన సేవకుడు సాయినాథ శర్మ ఆధ్వర్యంలో ఆడి కృత్తిక పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నిర్వాహకులు భక్తులకు తీర్థ, అన్నదాన ప్రసాదాలు నిర్వహించారు.



సేవాగుణం కలిగిన వలంటీర్ సునీల్



కమలాపురం మండలం టి.చదిపిరాళ్ల గ్రామంలో వలంటీర్‌గా పనిచేస్తున్న పి.సునీల్‌కుమార్ సేవా గుణం కలిగిన యువకుడు. కరోనా కష్ట కాలంలో తన పరిధిలోని 50 ఇళ్లను ప్రతి రోజు సందర్శించే వాడు. కరోనాను అరికట్టేందుకు తగిన సలహాలు సూచనలు అందజేసేవాడు. అలాగే ఆ గ్రామానికి కొత్తగా వచ్చే వారిని కట్టడి చేసేవారు. అవసరమైన కూరగాయలు, సరుకులను దాతల సహకారంతో వారికి సరఫరా చేసేవాడు. అలాగే రేషన్ సరుకులను సైతం అందరికి అందజేసేవాడు. ముఖ్యంగా భారతి సిమెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో చేపట్టిన అవగాహన కార్యక్రమాల్లో ప్రజలకు కరోనాను సమర్థవంతంగా ఎలా ఎదుర్కోవాలో అవగాహన కల్పించేవాడు. పాలగిరి జార్జి, ఎసమ్మలను రిమ్స్‌కు తరలించి వారి ప్రాణాలను కాపాడటంలో సఫలీకృతుడయ్యాడు. అధికారులందరి నుంచి మన్ననలు పొందాడు.

– కమలాపురం

కరోనా సమయంలో ఆదుకున్నాడు



కరోనా సమయంలో మా ఇంటికి వలంటీర్ సునీల్ వచ్చేవాడు. మాకు అవసరమైన కూరగాయలు, సరుకులు తెచ్చి ఇచ్చేవాడు. అలాగే మాకు ఆరోగ్యం సరిగా లేక పోతే సునీల్‌కే చెప్పేవారం. సునీల్ వైద్య, ఆరోగ్య సిబ్బందిని తీసుకువచ్చి మాకు వైద్య పరీక్షలు చేయించి మందులు ఇప్పించేవాడు. సునీల్ కరోనా సమయంలో మాకు చాలా ఉపయోగపడ్డాడు. సొంత మనుషులు కూడారాలేని సమయంలో సునీల్ వచ్చి అన్ని సమకూర్చేవాడు. సునీల్ సేవలను మరచిపోలేం.

ఎం.స్వర్ణలత, టి.చదిపిరాళ్ల, కమలాపురం.

ఎవ్వరికీ కష్టంవచ్చినా అతనికే ఫోన్ వస్తుంది



కమలాపురం 3వ వార్డు సచివాలయ పరిధిలో పనిచేసే వలంటీర్ శ్యామ్ అంటే అంధుల కాలనీలో తెలియని వారుండరు. అంధులు, వికలాంగులకు కమలాపురం పట్టణంలో ఓ కాలనీ ఉంది. అక్కడ ఎవ్వరికీ కష్టం వచ్చినా అక్కడపనిచేసే వలంటీర్ శ్యాంకే ఫోన్‌వస్తుంది. తన పరిధిలోని కాలనీలో చేతి పంపు చెడిపోయినా, నగర పంచాయతీ వారు సరఫరా చేసే నీరు రాకపోయినా అక్కడివారికి ఎకష్టం వచ్చినా ముందుగా ఫోన్ వచ్చేది శ్యాంకే. అంధుల కాలనీకి చెందిన జాన్‌కు కరోనా వస్తే తన ఆటోలోనే రిమ్స్‌కు తీసుకెళ్లాడు. కరోనా సమయంలో తన పరిధిలోని కుటుంబాలకు ఆరోగ్య పరిస్థితులు చక్కదిద్దడంలో తాను కూడా కరోనా బారిన పడ్డాడు. ఈ నేపథ్యంలో ఫస్ట్ వేవ్‌లో విమలమ్మ, సెకండ్ వేవ్‌లో జోస్నిస్‌లను ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడాడు. తన సొంత ఆటోలోనే కరోనా బారిన పడిన ఆరు మందిని రిమ్స్‌కు తరలించాడు. తాను క్వారంటైన్‌లో తీసుకున్న జాగ్రత్తలను ప్రజలకు వివరించేవాడు.

వేలూరుకి వచ్చి పింఛన్ ఇచ్చాడు..



నా పేరు రూతమ్మ, కమలాపురం పట్టణం అంధుల కాలనీ. నా తమ్ముని ఆరోగ్యం బాగలేక నేను వేలూరు సీఎంసీలో ఉన్నాను. వలంటీర్ అక్కడికి వచ్చి నాకు పింఛన్ ఇచ్చాడు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల గురించి మాకందరికి చెబుతాడు. కరోనా సమయంలో మా ఇంటి పక్కన ఉన్న జాన్‌ను ఆసుపత్రికి తీసుకెళ్లాడు. కరోనా వచ్చిందంటే మేమంతా బయటకు రావడానికి భయపడేవాళ్లం. అలాంటి సమయంలో శ్యాం మా కాలనీలో చాలా మందిని తన ఆటోలోనే రిమ్స్‌కు తీసుకెళ్లాడు.

– రూతమ్మ, అంధుల కాలనీ, కమలాపురం.

ముఖ్యమంత్రిని విమర్శించేస్థాయి మీకు లేదు

– సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాలు గంగాధరరెడ్డి

పులివెందుల : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 175కు 175 స్థానాలలో వైఎస్సార్‌సీపీ తరపున ఎమ్మెల్యేలను, ఎంపీలను పోటీ చేయించే శక్తి ఉందని సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాలు గంగాధరరెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ టీడీపీ, జనసేన, బీజేపీలతో కలిసి పోటీ చేస్తామంటున్నావే తప్ప 175 స్థానాలలో ఎమ్మెల్యేలను, ఎంపీలు నిలబెట్టుకునే సత్తా మీ పార్టీలకు లేదన్నారు. అన్ని పార్టీలు కలిసి వస్తే కొన్ని సీట్లు అయినా మీకు దక్కేవని.. మీ పార్టీలు సింగిల్‌గా పోటీ చేస్తే డిపాజిట్ కూడా రావన్నారు. ఎన్ని పార్టీలు ఏకమై వచ్చినా వైఎస్సార్‌సీపీ విజయాన్ని ఎవరూ ఆపలేరన్నారు. ఆదినారాయణరెడ్డి మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలన్నారు. బీజేపీ ముఖ్యమంత్రిపై సీరియస్‌గా ఉంటే అన్ని కోట్ల నిధులు ఎందుకు ఇస్తారని.. వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులు ప్రధాన మంత్రికి నచ్చి నిధులు విడుదల చేస్తున్నది మీకు తెలియదా అని ఆయన గుర్తు చేశారు.

ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

జగనన్న సురక్ష.. పేదలకు రక్ష



చెన్నూరులో లబ్ధిదారుకు సర్టిఫికెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి



ఎర్రగుంట్ల : లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి



పులివెందులలో లబ్ధిదారులకు సర్టిఫికెట్లను అందిస్తున్న మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్

చెన్నూరు : జగనన్న సురక్ష కార్యక్రమం పేద ప్రజలకు రక్షగా నిలుస్తున్నదని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన చెన్నూరులోని గ్రామ సచివాలయంలో–2లో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గడప గడపకు మన ప్రభుత్వంలో భాగంగా నియోజకవర్గంలో ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి అక్కడికక్కడే పరిష్కరించడం జరిగిందన్నారు, అయితే అర్హులై ఉండి ఇంకా కొంతమందికి సంక్షేమ పథకాలు అందకుండా ఉండే వారికోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా వలంటీర్లు ఇంటింటికీ తిరిగి అక్కడి ప్రజలకు ఉన్న ఇబ్బందులను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకుపోయి పరిష్కరిస్తారన్నారు. చెన్నూరు గ్రామపంచాయతీ–2లో 1548 ఇళ్లకుగాను 1138 లబ్ధిదారులకు వివిధ రకాల సర్టిఫికెట్లను అందచేయడం జరిగిందన్నారు, కార్యక్రమంలో రాష్ట్ర అగ్రికల్చర్ సలహా దారులు సంబటూరు ప్రసాద్ రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ సిహెచ్ వెంకటసుబ్బయ్య, వైఎస్సార్ సీపీ టౌన్ కన్వీనర్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ జీఎన్ భాస్కర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్‌వీఎస్ఆర్, ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, మండల ఉపాధ్యక్షుడు ఆర్ఎస్ఆర్, వారిష్, శ్రీనివాసరాజు, రాష్ట్ర అటవీశాఖ డైరెక్టర్ శ్రీలక్ష్మి, అధికారులు, వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు వలంటీర్లు, గ్రామ సచివాలయ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

కమలాపురంలో..

కమలాపురం : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వైపే దేశంలోని ఇతర రాష్ట్రాల సీఎంలు, మంత్రులు చూస్తున్నారని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. గురువారం పట్టణంలోని 4వ వార్డు, దేవరాజుపల్లె సచివాలయాల్లో జరిగిన జగనన్న సురక్ష శిబిరంలో లబ్ధిదారులకు ఆయన 11 రకాల సర్టిఫికెట్లు ఉచితంగా అందజేసి మాట్లాడారు. చంద్రబాబు వేల హామీలిచ్చి ఒక్కటి నెరవేర్చలేదన్నారు. తన 15 ఏళ్ల పాలనలో కేవలం 6 లక్షల గృహాలు నిర్మించారని గుర్తు చేశారు. జగనన్న 31 లక్షల మందికి ఇళ్ల పట్టాలిచ్చి 15 లక్షల గృహాలు నిర్మిస్తున్నాడన్నారు. జగనన్న పాలనకు, చంద్రబాబు పాలనకు ఎంత తేడా ఉందో గమనించాలన్నారు. కార్యక్రమంలో ఏపీపీఎస్సీ బోర్డు మెంబర్ నిమ్మకాయల సుధాకర్ రెడ్డి, స్టేట్ హార్టికల్చర్ అడ్వైజర్ సంబటూరు ప్రసాద్‌రెడ్డి, ఉత్తమారెడ్డి, రాజుపాళెం సుబ్బారెడ్డి, సుమిత్రా రాజశేఖర్‌రెడ్డి, ఎస్సీ పుల్లారెడ్డి, మార్పురి మేరీ, రాజారెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, కొండారెడ్డి, హిదాయత్, నిఖిల్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి, ఏడీఏ నరసింహారెడ్డి, ఎంపీడీఓ చలపతి, తహసీల్దార్ సరస్వతి, కమీషనర్ రాజశేఖర్, సచివాలయ సిబ్బంది, గృహ సారధులు, వాలంటీర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

పెండ్లిమర్రిలో..

పెండ్లిమర్రి : జగనన్న సురక్ష పథకం ప్రజలకు వరం లాంటిదని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. మండలంలోని కొండూరు, కొత్తగంగిరెడ్డిపల్లె గ్రామాల్లో గురువారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమాల్లో లబ్ధిదారులకు ఉచితంగా సర్టిఫికెట్లు పంపణీ చేసి మాట్లాడారు. అర్హత ఉండి పథకం రాకుండా ఉంటే ఇప్పుడు జగనన్న సురక్ష ద్వారా ఇంటి వద్దకు వచ్చిన అధికారులను అడగవచ్చన్నారు. గ్రామ సచివాలయాల ద్వారా 11 రకాలు సర్టిఫికెట్లు గ్రామ, వార్డు సచివాలయాల్లో ఎలాంటి రుసుము లేకుండా వలంటీర్లు ఇంటి వద్దకు తీసుకుని వస్తారన్నారు. ఈ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్రారెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య, సర్పంచ్ ప్రసాద్, ఎంపీటీసీ శివారెడ్డి, రామతులసి, వైఎస్సార్ సీపీ నాయకులు నాగిరెడ్డి, రాజారెడ్డి, అమర్ నాథ్ రెడ్డి, తహసీల్దార్ ఉదయభాస్కర్‌రాజు, ఎంపీడీఓ జగన్‌మోహన్‌రెడ్డి, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వల్లూరులో..

వల్లూరు : మండల పరిధిలోని కోట్లూరు గ్రామ సచివాలయం ఆవరణలో గురువారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే పీ రవీంద్రనాథ్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కరోనాతో ఆదాయం లేక పోయినప్పటికీ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తూ సీఎం జగన్ ప్రజల మనిషిగా గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా సంక్షేమ పథకాలను మంజూరు చేయడానికి అవసరమైన సర్టిఫికెట్లను ప్రజల ఇంటి ముంగిటనే ఉచితంగా అందించడం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ అబ్బిరెడ్డి వీరారెడ్డి, ఎంపీడీవో జుబేద, తహసీల్దార్ శంకర్‌రావు, ఏవో సాయిజ్యోతి, ఏపీఎం శైలజ, ఎంఈవో లిల్లెమ్మ, వైఎస్ఆర్‌సీపీ నేతలు నాగిరెడ్డి, పుల్లయ్య ఏసయ్య, మస్తాన్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

వీరపునాయునిపల్లెలో..

వీరపునాయునిపల్లె : కొమ్మద్ది సచివాలయంలో గురువారం ఎంపీడీఓ చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే పి రవీంద్రనాథ్‌రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు సర్టిఫికెట్లను అందజేసి మాట్లాడారు. సర్వరాయసాగర్ ప్రాజెక్టును పూర్తిచేసి వీరపునాయునిపల్లె మండల ప్రజలకు కానుకగా అందించాలన్నదే దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి ఆశయమని అటువంటి ప్రాజెక్టు కొమ్మద్ది గ్రామానికి అతి సమీపంలో రావడం ఒక వరం అన్నారు. అతి త్వరలో పంట కాలువల పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. దీంతో మండలంలోని రైతులు మూడు పంటలు సాగు చేసుకొనేందుకు వీలుంటుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ వీరప్రతాప్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి, గడ్డంవారిపల్లె సహకార సంఘం అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, జగనన్న సురక్ష పరిశీలకుడు హిదాయతుల్లా, సర్పంచు తిరుపాలమ్మ, ఎంపీటీసీ సభ్యుడు రామాంజనేయులు, స్థానిక నాయకులు నాగిరెడ్డి, కృష్ణారెడ్డి, ఆంజనేయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుల అగడాలకు అడ్డుకట్ట వేయాలి

మండలంలోని అలిదెన ఓబాయపల్లెల్లో తెలుగుదేశం పార్టీ నాయకుల ఆగడాలకు అడ్డుకట్ట వేయాల ని అలిదెన ఓబాయపల్లె గ్రామస్తులు ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి గురువారం ఆయన గ్రామంలో పర్యటించగా కోరారు. టీడీపీ వర్గీయులు బుధవారం రాత్రి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మస్తాన్‌వలి ఆటోకు అగ్గిపెట్టారని తెలిపారు. మూడు రోజుల క్రితం పుత్తా నరసింహారెడ్డి కుమారుడు గ్రామంలోకి వచ్చిన సమయంలో పాల్గొనలేదని, అలాగే అలిదెన గ్రామంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి వెళ్లామనే నెపంతో ఈ దారుణానికి వడి గట్టారని ఆయనకు తెలియజేశారు. దాడికి పాల్పడి న వాడు ఎంతటి నాయకుడైనా వదిలిపెట్టే ప్రసక్తేలేదని వారిని కఠినంగా శిక్షించాలని జిల్లాస్థాయి అ ధికారులకు తెలియజేస్తానని ఎమ్మెల్యే వారికి హామీఇచ్చారు.

పులివెందులలో..

పులివెందుల టౌన్ : మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరలోనే పూర్తి చేస్తామని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ తెలిపారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని కె.వెలమవారిపల్లె వార్డు సచివాలయంలో మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి అధ్యక్షతన జరిగన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని మంచి పనులను సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేస్తున్నారన్నారు. పులివెందుల అభివృద్ధికి కోట్లాది రూపాయలు మంజూరు చేశారన్నారు. వార్డు సచివాలయ పరిధిలోని బొగ్గుడుపల్లె, పోలేపల్లె, కె.వెలమవారిపల్లె ప్రజలు జయమ్మ కాలనీలో అధునాత సాంకేతిక పరికరాలతో నూతన నిర్మించిన అర్బన్ హెల్త్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలన్నారు. 2023 కార్యక్రమంలో పులివెందుల మున్సిపాలిటీకి అవార్డు వచ్చేలా ప్రజలు సహకరించాలని కోరారు. అనంతరం 330 సర్టిఫికెట్లను ప్రజలకు ఉచితంగా అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్, కౌన్సిలర్లు రంగనాయకులు, పార్నపల్లె కిశోర్, గృహసారథుల కన్వీనర్ చంద్రమౌళి, కోఆప్షన్ మెంబర్ చంద్రమౌళి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

చింతకొమ్మదిన్నెలో..

చింతకొమ్మదిన్నె : స్థానిక సచివాలయంలో గురువారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో సీకేదిన్నె జెడ్పీటీసీ నరేన్ రామాంజులురెడ్డి పాల్గొని లబ్ధిదారులకు సర్టిఫికెట్లను పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడా ప్రభాకర్‌రెడ్డి, కో కన్వీనర్ కళాయాదవ్, మాజీ కన్వీనర్ గుత్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మండల ఉపాధ్యక్షుడు గజ్జల సుధాకర్ రెడ్డి, ఈడిగ కార్పొరేషనర్ డైరెక్టర్ కృష్ణయ్య, సర్పంచ్ రాజశేఖర్‌రెడ్డి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగుంట్లలో..

ఎర్రగుంట్ల : కలమల్ల గ్రామంలోని గ్రామ సచివాలయం–2లో గురువారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్‌ఎం.సుధీర్‌రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు సర్టిఫికెట్లను పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఎర్రగుంట్ల మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య, ఉపమండలాధ్యక్షుడు పొన్న శివ య్య, ఎంపీటీసీ సభ్యులు లీవావతి, సుహాసిని, సున్నపురాళ్లపల్లి సర్పంచ్ వరలక్ష్మీ, ఎంపీడీఓ భాగ్యలక్ష్మీ, తహసీల్దార్ ఎ.నాగేశ్వరరావు, ఈఓపీఆర్డీ రహమతుల్లా పార్టీ నాయకులు నారపురెడ్డి, భాస్కర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, సచివాలయ ఉద్యోగులు వలంటీర్లు ఆర్టీపీపీలోని యూనియన్ నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.